# చైతన్యంతోనే ఎయిడ్స్ నిర్మూలన




చేగుంటలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నార్సింగిలో..

**చేగుంట, న్యూస్‌టుడే:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని చేగుంట, నార్సింగిలో సోమవారం విద్యార్థులు, వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. చేగుంటలో జీఎంఆర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేశారు. జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. నార్సింగి గ్రామపంచాయతీ వద్ద పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన కార్యక్రమం సాగింది. వైద్యాధికారి రాకేష్‌సింగ్, సర్పంచి ఎర్రం అశోక్, జీఎంఆర్ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.